సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,6 ఏప్రిల్ 2024 1


# ఏజెన్సీ సమస్యల పరిష్కారానికి కృషి

**- స్వతంత్ర అభ్యర్థిగా న్యాయవాది లక్ష్మీ ప్రసన్న**



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల సమస్యలపై పూర్తిస్థాయిలో పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని న్యాయవాది పాలడుగు లక్ష్మీ ప్రసన్న అన్నారు. రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామానికి చెందిన న్యాయవాది లక్ష్మీ ప్రసన్న రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికలబరిలో దిగనున్నట్లు ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ గతంలో రంపచోడవరం నియోజకవర్గంలో ఎన్నో పార్టీలు అధికారంలోకి వచ్చినా గిరిజనులను అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించిన దాఖలాలు లేవన్నారు. తాను ఇదే ప్రాంతానికి చెందిన గిరిజన మహిళ కావడంతో నియోజకవర్గంలో సమస్యల అవగాహన ఉందని, వాటిని పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని గిరిజన గ్రామాలలో సమస్యలు పరిష్కరించడంతో పాటు, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో గూడెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.







# వలస నేత వల్ల వైసీపీకు ఒనగూరినదేమి.!

- పితాని వెంట రాని సొంత క్యాడర్
- పితానికి ప్రాధాన్యతపై వైసీపీలో తీవ్ర అసంతృప్తి జ్వాలలు
- కూటమి తరపున చురుగ్గా ప్రచారంలో జనసైనికులు

**అమలాపురం,సూర్య ప్రతినిధి :** ముమ్మిడివరం టిక్కెట్టు ఆశించి భంగపడ్డ పితానిబాలకృష్ణవైసీపీతీర్థం పుచ్చుకోవడం వల్లఅధికారపార్టీకుఒనగూరిందేంటి..?ఇప్పుడు ముమ్మిడివరం నియోజకవర్గంలోఇదేచర్చ జరుగుతోంది. పితాని వెంట జనసేన కేడర్ ఎలాగూ వెళ్లలేదు సరికదా తన వెంటే వస్తుందనుకున్న సొంత సామాజికవర్గంలోని కేడర్ కూడా కూటమి అభ్యర్థి దాట్ల వెంటే నడుస్తుండడం మింగుడుపడనిఅంశంగా మారిందని టాక్ వినిపిస్తోంది.. ఇదిలా ఉంటే బాలకృష్ణ సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేత గుత్తుల సాయి ఇటీవలే ప్రెస్‌మీట్ పెట్టి గాలి తీసినపరిస్థితి కనిపించింది..నీవెంటశెట్టిబలిజ సామాజిక వర్గం నుంచి ఎంత మంది ఉన్నారని సూటిగా ప్రశ్నించిన పరిస్థితి ఉంది. మరోపక్క జనసేన పార్టీ నాయకులు మరో సమావేశం పెట్టి బాలకృష్ణ వెంట జనసేనలోని ఏ నాయకులు, జనసైనికులు కానీ వీర మహిళలు కానీ లేరని తేల్చిచెప్పారు. దీంతో ఎంతో కొంత బలం ఉన్న నాయకునిగా జనసేనలో చెలామణి అయిన బాలకృష్ణ పార్టీ వీడిన వెంటనే అంతసీన్ లేదని తేలడంతో బరిలో ఉన్న టీడీపీ అభ్యర్థి, ఆయనఅనుచరులేకాదు ఇటు వైసీపీ నాయకత్వంకూడాలైట్ తీసుకుంటున్నట్లు సమాచారం.

**కనీస ఓట్లు తెచ్చుకోలేక చతికలపడి..** జనసేన పార్టీ నుంచి 2019 ఎన్నికల్లో ముమ్మిడివరం అభ్యర్థిగా అవకాశంకల్పించింది.అయితేబాలకృష్ణఎన్నికల్లో 33, 334ఓట్లుతెచ్చుకుని మూడో స్థానంలో నిలిచారు. కేవలం 17.36 శాతం ఓట్లు రావడం వెనుక 20 శాతం పైబడి ఉన్న జనసేన ఓట్లు మాత్రమే తెచ్చుకోగలిగారని స్పష్టం అయ్యింది. ఆ ఎన్నికల్లో త్రిముఖ పోటీ జరగ్గా టీడీపీ అభ్యర్థి దాట్లసుబ్బరాజుకు72,975ఓట్లు లభిం చాయి.. వైసీపీ అభ్యర్థి పొన్నాడ సతీష్ కేవలం 5,547 ఓట్లు మెజార్టీతో గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జనసేనలో ఉన్న కాపు సామాజికవర్గం తప్ప మిగిలిన వారెవరూ సదరు బాలకృష్ణకు ఓటు వేయని పరిస్థితి కనిపించింది. అప్పుడు ఇప్పుడుచాలామందిఆయనసొంత సామాజిక వర్గంనేతలుటీడీపీలో కొనసాగుతు న్నారు. ఇప్పుడు పితాని వైసీపీ గూటికిచేరినా2019నాటిపరిస్థితే పునరావృతమవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**అసంతృప్తిలో వైసీపీ నేతలు..**వైసీపీలోకి పితాని రాకతో ఎప్పటినుంచో వైసీపీలో ఉన్న అదే సామాజికవర్గ నేతల్లో తీవ్ర అసంతృప్తి కనిపిస్తోన్నట్లు తెలుస్తోంది. ఈయన వల్ల పార్టీకు ఏం ఒనగూరినట్లట..?అంటూచెవులు గొరుక్కుంటున్నట్లు సమాచారం.దీనికితోడుసిట్టింగ్ అభ్యర్థి పొన్నాడ సతీష్‌కుమార్ కూడా పితానికి అధిక ప్రాధాన్యత నివ్వడం అదే సామాజిక వర్గంలోనే కాదు పార్టీలోని చాలా మంది కేడర్‌లోఅసంతృప్తిజ్వాలలురేగుతున్నట్లు తెలుస్తోంది.







# ఆర్‌ఓ గారు ఏం చేశారు..?

**- వివాదాస్పదంగా ఆర్‌ఓ పనితీరు..!**

**కాకినాడ, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మూడు రోజుల క్రితం అర్థరాత్రి కాకినాడ రూరల్‌లో హైడ్రామా చోటు చేసుకుంది. వైసీపీ తరలిస్తున్న ప్రచార సామాగ్రిని బిజెపి నాయకులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి, వైసిపి మధ్య ఘర్షణ జరిగింది. రాళ్లతో కొట్టుకున్నారు.ఒక విధంగాచెప్పాలంటే బిజెపినాయకులకేదెబ్బలు తగిలాయి. కవర్ చేయడానికి వెళ్ళిన ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు, కెమెరామెన్‌పై కూడా దాడి చేశారు. ఓ రిపోర్టర్ సెల్ పగలగొట్టారు. సంఘటనా స్థలానికి జనసేన నేత పంతం నానాజీ చేరుకున్నారు. అక్కడ ఘర్షణకు పాల్పడిన వైసిపి వారిని నిలదీశారు. ఇద్దరు సిఐలు, ఓ డిఎస్‌పి వచ్చారు. వారు ఎదురుగానే వైసిపి నాయకులు రాళ్లు విసిరారు. బిజెపి నాయకులను ఘోరంగా కొట్టారు. ఇంత జరిగినా రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్న కాకినాడ ఆర్‌డిఓ రాలేదని బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద యుద్ధం జరిగింది.మీడియాలో వచ్చింది. రాళ్లతో కొడుతూ బూతులు తిడుతున్న వీడియోలు బయట తిరుగుతున్నాయి. కానీ ఆర్‌ఓ కనీసం కేసు పెట్టలేదు సరి కదా ఏమైంది అని విచారణ కూడా చేయలేదని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రశ్నిస్తోంది. ఆర్‌ఓ ఒంటెద్దు విధానాలతోపోతున్నారనిఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గతంలో వాటర్ ట్యాంకులకు రంగులు వేయమన్నారు. తమ వద్ద నిధులు లేవు. పైగా ఇది ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో ఉంటుంది. పంచాయతీలపరిధిలోకిరాదుఅని చెప్పినందుకుకార్యదర్శులను సస్పెండ్ చేయమన్నారు. అలాంటిది అర్ధరాత్రిపెద్దఎత్తునసామాగ్రి తరలించుకు పోవడం, అడ్డు వచ్చిన బిజెపి నాయకులపై రాళ్లతో దాడిచేయడం వంటి పెద్ద సంఘటన జరిగినప్పుడు ఆర్‌ఓ ఇంతవరకు ఎందుకుస్పందించలేదని అడుగుతున్నారు. సిఐరామకృష్ణ శ్రీనివాస్‌అయితేమీడియాఫిర్యాదిస్తేకేసు పెడతామన్నారు. జరిగిన దాడికి సంబంధించి ఎలాంటి కేసు పెట్టలేదని పోలీసులుఅంగీకరిస్తున్నారు.ఈబాధ్యతమొత్తం రిటర్నింగ్ అధికారితీసుకోవాలి.ఆయనపూర్తిగావన్‌సైడ్ పనిచేస్తున్నారు. విజయసాయిరెడ్డి సిఫార్సుతో వచ్చారు.అందుకే ఇలా జరుగుతోందని జనసేన నాయకులుఆరోపిస్తున్నారు. సంఘటన స్థలానికి వెళ్లి జనసేన కూటమి అభ్యర్థి నానాజీ వివాదానికి దిగారు.అధికారులనునిలదీశారు. అయినాకేసు పెట్టలేదు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు సుమోటోగా కేసు పెట్టాలని, లేనిపక్షంలో హైకోర్టులో కేసు వేస్తామని మూడు పార్టీల నాయకులు తెలిపారు.ఆర్‌ఓస్పందిస్తారా లేక అధికారపార్టీకాబట్టి వదిలేస్తారా వేచి చూడాలంటున్నాయి ప్రతిపక్షాలు.





# నేడు ద్వారకాతిరుమలలో సమీక్ష

**-దేవాదాయ అధికారులకు ఎన్నికల డ్యూటీలు వేయొద్దు- సిఎస్‌కు కమిషనర్ లేఖ**

**కాకినాడ,మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**దేవాదాయశాఖ ఉత్తరాంధ్ర,ఉభయగోదావరి,కృష్ణాజిల్లాలకు సంబంధించిన సమీక్ష సమావేశాన్ని శనివారం ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో నిర్వహిస్తున్నారు.కమిషనర్ రాము సత్యనారాయణ సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు.ఈ6 జిల్లాలకు చెందిన 6ఏ,బి,సికేటగిరీలలోని ఆలయాలు, సత్రాలు, ఇతర సంస్థల కార్య నిర్వహణ అధికారులు, సిబ్బంది హాజరవుతున్నారు. దేవాదాయశాఖ తరపున ప్రభుత్వానికి చెల్లించాల్సిన సిజిఎఫ్, కంట్రిబ్యూషన్, అర్చక వెల్ఫేర్ ఫండ్, ఆడిట్ ఫీజు చెల్లించారా, లేదా? కోర్టు కేసులు ఏమున్నాయి. భూములు అన్యాక్రాంతంఅయ్యాయా, ఇలాంటి భూములకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకున్నారు తదితర పూర్తి వివరాలుతో రికార్డులు తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. కొందరు ఈఓలు తమ సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రమే బయలుదేరి వెళ్లిపోయారు. మరికొందరు శనివారం ఉదయం బయలుదేరుతున్నారు. సమీక్ష సమావేశం వాడి వేడిగా జరగనుంది.ఇటీవలజరిగినబదిలీలకు సంబంధించి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన హైకోర్టులో కేసు వేశారు. కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులపై కోర్టు ధిక్కార కేసు వేయడంతో అది కమిషనర్ మెడకు చుట్టుకుంది. ఈ అంశం కూడాఈసమీక్షలోచర్చకిరానుంది .జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్‌ఈఓలపై ఎలా విరుచుకు పడతారు అనే ఆందోళన ప్రతి ఒక్కరిలోఉంది.ఇది ఇలా ఉంటే ప్రస్తుతందేవాదాయశాఖలోవరుసుగా అమ్మవారి జాతరలు, ఉగాది వేడుకలు, శ్రీరామనవమి తదితర పండుగలు వస్తున్నాయి. ఆలయాలలో సిబ్బంది నుంచి ఈవోలు, అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, జాయింట్ కమిషనర్ల వరకు పనిచేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని తమ శాఖ అధికారులు సిబ్బందికి ఎన్నికల విధులు కేటాయించవద్దని కోరుతూ ఆ శాఖ రాష్ట్ర కమిషనర్ రాము సత్యనారాయణ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డికి లేఖ రాసారు.

దీంతో ఈవోలు దేవాదాయ కమిషనర్‌ను అభినందిస్తున్నారు. ఉగాది, శ్రీరామనవమి, అమ్మవారి జాతర్లు సందర్భంగా వరుసుగా 15 రోజులు పని చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా వార్షిక కళ్యాణాలు కూడా మే నుంచి జూన్ వరకు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని కమిషనర్ మంచి నిర్ణయం తీసుకున్నారని దేవాదాయ శాఖ హర్షం వ్యక్తం చేసింది.

## అడవి సిగలో
# ఇప్పపూల సుగంధం

- ఏజెన్సీలో మొదలైన సేకరణ-గిరిజనులకు వేసవిలో చక్కని ఉపాధి
- జి.సి.సి.ద్వారా కొనుగోళ్లు- గిట్టుబాటు ధర లేక తగ్గుతున్న ఆశక్తి











**వి.ఆర్.పురం(మేజర్‌న్యూస్):** ఏజెన్సీ అడవి బిడ్డలకు ఉపాధినిచ్చే ఇప్పపూల సీజన్ మొదలైంది.దీనికోసమే ఎదురుచూస్తున్న గిరిజన గిరిజనేతర కుటుంబాలు అడవి బాట పడుతున్నాయి.వేకువజామున సమీపంలో అటవీక్షేత్రంలోకి వెళ్లి చెట్టునుండి రాలిన ఇప్పపూలను బుట్టల్లో సేకరిస్తారు. శుభ్రంగా ప్రత్యేక పద్ధతుల్లో వారం రోజుల పాటు ఎండబెట్టిన తర్వాత గిరిజన సహాకార సంస్థ,(జి.సి.సి.)లో విక్రయిస్తారు.అక్టోబర్–ఫిబ్రవరి,మాసాల్లో చిల్లగింజలు,ముష్టి కాయలు,తాండి కాయలు,సెప్టెంబర్–జూన్ నెలల్లో తవుసుబంక, మార్చి–మే మాసాల్లో ఇప్పపువ్వు, జూన్–జులై నెలల్లో ఇప్పపరక (ఇప్పబద్ధ)సేకరణతో ఉపాధి అవకాశాలు ఉన్నాయి. సీజన్ ప్రారంభం:వరి, జొన్న,మొక్కజొన్న,మిర్చి, పంటల్లాగే వేసవికాలంలో ఇప్పచెట్లు,మార్చి,ఏప్రిల్ నెలల్లో పూత కాతలతో, చెట్లునిండి ఉంటాయి.దీనిని గిజనులు ఇప్ప సీజన్ గాపిలుస్తుంటారు.ఇది ఏజెన్సీ అడవి బిడ్డలకు రెండవ పంటగా కూడాచెప్పొచ్చు.సహాజ సిద్ధంగాదొరికే ఈఇప్పపూలనుపలురకాలుగా! వినియోగిస్తారు.వర్షాకాలం ఇప్పపూలు,చిక్కుడు గింజలు,అలచందలు,కలిపి ఉడికించి అంబలి కాస్తారు.ఎంతో రుచికరమైనదిగా ఉంటుంది. ఇప్ప బద్దలు నుండి తీసిన నూనెతో పూజల్లో ఉపయోగిస్తారు. ఎండబెట్టిన ఇప్పపూలు దేవుడి ప్రసాదంగా కూడా ఉపయోగంలో ఉంది. కష్టపడ్డా దక్కని పలితం:చాలా శుభ్రతతో నిష్ఠలతో సేకరించిన ఈఅడవి ఉత్పత్తులకు సరైనగిట్టుబాటు ధరలు లేకపోవడం కొంత నిరాశకు గురౌతున్నారు.ప్రస్తుతం అడవి ప్రాంతంలో,కొండల్లోదొరికే “తేనేకు” కూడా సరైనధరలు లేవని ప్రభుత్వం,ఐ.టి.డి.ఏ, గిరిజనులు సేకరించే ఉత్పత్తులకు ధరలు కల్పించాలని ఏజెన్సీ గిరిజనులు కోరుతున్నారు.

# మహాత్ముల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది

-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్
-బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి
- జిల్లా కలెక్టర్ డా. కె.మాధవీలత



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, అటువంటి మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడమే నిజమైన నివాళి అని జిల్లాకలెక్టర్ డా.కే.మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో డిఆర్ఓ జి.నర్సింహులు, సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారులతో , విద్యార్థినులతో కలసి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌గారి 116వ జయంతి మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కే.మాధవీలత మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సమానత్వంతో ఉండాలనే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాలతో పాటు స్త్రీలకు కూడా విద్య విషయంలో అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందన్నారు.ప్రజలు తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించాలని, అప్పుడే అటువంటి మహాత్ముల ఆశయానికి సార్ధకత చేకూరుతుందని, ప్రభుత్వ అధికారిగా ఆమేరకు జిల్లా ప్రజలకు, తల్లితండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నా అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రి గాను , ఉపప్రధాని మంత్రిగా పని చేయడం గొప్ప విషయమన్నారు.కేంద్రం మంత్రి గా పని చేసిన సమయం లో అట్టడుగు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయుడుని వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్‌గారినిస్ఫూర్తిగా తీసుకొని ప్రతి కుటుంబంలోని పిల్లలను బాగాచదివించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జీ. నరసింహులు, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి.సందీప్, సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థినిలు, ఇతర అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**- అసెంబ్లీ అభ్యర్థి అయితాబత్తులు ఆనందరావు**



**అల్లవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని పేదలకు బడుగు బలహీనవర్గాలకు సమన్యాయం జరగాలంటే టిడిపి పార్టీతోనే సాధ్యమని అమలాపురం టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో టిడిపి పార్టీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. శుక్రవారం అల్లవరం మండలంలో బెండమూర్లంక, ఓడలరేవు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ప్రతి ఇంటింటికి తిరుగుతూ టిడిపి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అల్లాడి సోంబాబు, మండల అధ్యక్షులు దెందుకూరు సత్తిబాబురాజు, గండి స్వామి, చిక్కాల సతీష్, పరసా కిరణ్, మంతెన సురేష్ రాజు, గూడూరి పెదబాబు, లింగోలు పండు, యాళ్ళ కాసుబాబు, యాళ్ల ఈశ్వరరావు, యళ్ళ అబ్బులు, చేదళ్ళ సూరిబాబు, తోట నరసింహం, టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమలలో వైభవంగా అధ్యనోత్సవములు



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లిలో వేంచేసియున్న శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఐదు రోజులపాటు జరగనున్న అధ్యయనోత్సవములు శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఉపకమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ఏప్రిల్ 9వరకుఅయిదు రోజులు పాటు స్వామివారి దేవాలయంలో అధ్యనోత్సవములు నిర్వహించనున్నారు. శుక్రవారం చతుర్వేద పారాయణంలో భాగంగా అర్చకులు ద్రవిడ వేదపారాయణం వల్లించగా భక్తులు పరవశించారు. సాయంత్రం పల్లికీ పై గ్రామోత్సవం చంగోళ పారాయణం నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

## పేరవరంలో ప్రజాగళం ఎన్నికల ప్రచారం

### - పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు సత్యానందరావు



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : మండలంలోని పేరవరం గ్రామంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును తెలియజేశారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే 4 వేల రూపాయల పెన్షన్ ని అందించడం జరుగుతుందని తెలిపారు. అన్ని వర్గాలకు వారు అభివృద్ధి చెందేలా పథకాలు ఉన్నాయని వివరించారు. మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహాశక్తి పథకాలు వారి ఆర్థిక పురోగతిని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# "ఎన్నికల ప్రక్రియలో సాంకేతిక విప్లవం"






రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : అర చేతిలోనే మన ఓటు నుంచీ ఓటువేసేఅభ్యర్థివరకు..ఎన్నికలసమగ్రసమాచారం..ప్రచార అనుమతుల జారీ .. నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు వేసేందుకు భరోసా .. దివ్యాంగులకీ బాసటగా... సాంకేతిక పరిజ్ఞానంతో సాధ్యం... ఎన్నికల కమీషన్ అందిపుచ్చుకున్న సాంకేతిక పరిజ్ఞానం.రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల కమీషన్ ఓటు హక్కు పొందడం నుంచి స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునే వరకు, రాజకీయా పార్టీలు వివిధ అనుమతులను పొందేందుకు సాంకేతిక పరమైన అంశాలతో కూడిన విస్తృత మైన సేవలను అందించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిడా కే. మాధవీలత శుక్రవారంఒక ప్రకటనలో వెల్లడించారు.ఓటుహక్కును కలిగి ఉండడం, పోలింగు రోజున మనల్ని పరిపాలించే నాయకులను ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఎంపిక చేసుకునే ప్రక్రియ లో ఎన్నికల కమీషన్‌యంత్రాంగం అందుబాటులో ఉండే విధంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. చేతిలోనీ మొబైల్‌ఫోన్‌ద్వారా ఈసేవలు అందుబాటులో ఉండడం గమనార్హం అనీ పేర్కొన్నారు.యాప్‌లుద్వారా ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు ప్లే స్టోర్‌లో,వినియోగదారుల కోసం యాప్ స్టోర్‌లో అందుబాటులోఉన్నాయి.అక్కడనుండిమీరుయాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలిమరియు ప్రత్యేక వ్యక్తిగతఖాతానుసృష్టించాలి. పేరు, ఏరియా పిన్‌కోడ్, చిరునామా, ఫోన్ నంబర్ వివరాలను నమోదు చేయాడం ద్వారా ఆయా యాప్‌లు పని చేస్తాయి. మీరు ఏదైనా యాప్ వివరాలను తనిఖీచేయవచ్చు మరియువాటిలోఅందుబాటులోఉన్న సమాచారంతో పాటుఎన్నికలకమీషన్‌నిర్దేశించినసేవలను ఉపయోగించవచ్చు.

**-వాటిల్లో కొన్ని...పబ్లిక్ పోర్టల్..** ఓటర్లకుసంభందించిసమగ్ర సమాచారం అందించేందుకు పబ్లిక్ పోర్టల్‌ఎంతోఉపయోగ పడుతుంది. ఓటర్లకు తమ ఓటుఉందా? లేదా..ఉంటే ఏ పోలింగ్ కేంద్రంలో ఉంది, ఎక్కడ ఉందిఅనే సమాచారంతోపాటుగా..బూత్ లెవెల్ అధికారి ఎవరు, ఫోటో ఓటర్ గుర్తింపు కార్డు (ఎపిక్) సంఖ్య వంటి అవసరమైన సమగ్ర సమాచారాన్ని పబ్లిక్ పోర్టల్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు ఉంది.

**- ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ..**ఓటరు సంబంధిత సేవలను యాక్సెస్ చేసేందుకు ఈసీఐ అనుసంధాన కర్తగా ఈయాప్ వ్యవహరిస్తుంది. కొత్తగా ఓటును నమోదు, డిజిటల్ ఓటర్ స్లిప్పు డౌన్లోడ్ చేసుకునే సౌలభ్యం, ఓటర్ల జాబితాలోని జనాభా, ఇతరుల పేర్లు, ఎన్నికల తాజా సంక్షిప్త సమాచారంతో పాటు, ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదులు చేసే అవకాశం ఉంది.

**- ఓటు హక్కు కోసం ... దరఖాస్తు విధానం (ఆన్‌లైన్ ద్వారా)**
అండ్రాయిడ్ ఫోన్ కలవారు ప్లే స్టోర్ నుంచి / ఐ ఫోన్ కలవారు యప్ స్టోర్ నుండి ఓటర్ హెల్ప్ లైన్‌యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి.. లేదా నేషనల్ ఓటర్స్ సర్వీస్‌పోర్టల్ ఆన్ లైన్ ద్వారా... దరఖాస్తు చేసుకోవాలి

**- దివ్యాంగులు సేవలకు ' సాక్షం ' -" వన్ స్టాప్ సొల్యూషన్ "**
సాక్షం యాప్ అనేది దివ్యాంగులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు సహకరించే విలువైన సాధనం. ఇంటి దగ్గరేఓటుహక్కు వినియోగించుకోవడానికి,ఎపిక్‌కార్డుపొందడానికి,ఎన్నికలసేవల్ని అభ్యర్థించడానికి దోహద పడుతుంది.

పిడబ్ల్యుడిలు తమ ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ ఫోన్‌లలో సులభంగా డౌన్‌లోడ్ చేసుకోగలిగే ఒక గొప్ప యాప్.. ఈ యాప్‌ద్వారావాయిస్ సహాయం,పదాలతో మాటలు టెక్స్ట్-టు-స్పీచ్, పెద్ద ఫాంట్‌లు మరియు అధిక కాంట్రాస్ట్ కలర్స్ కోసం యాక్సెసిబిలిటీ ఫీచర్‌లు:పోలింగు కేంద్రాలు వాటినీ చేరుకునే సమాచారం పోలింగ్ స్టేషన్ల సమాచారం, ఎన్నికలలో ఓటు వేసే సందర్భంలో ఎదురైన సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదులు: చేసే సౌలభ్యం కోసం.

**-సువిధ యాప్ ..**ఇది రాజకీయ పార్టీలు, పోటీలో నిలిచే అభ్యర్థుల కోసం ఎన్నికల ప్రచారం సందర్భంలో సింగిల్ విండో విధానంలో అనుమతులు కోసం రూపొందించిన యాప్. యాప్ ద్వారా పొందిన అనుమతులు, వాటి ఖర్చులను అభ్యర్థులు నామినేషన్ వేసే వరకు సంబంధిత రాజకీయ పార్టీల ఖాతాలోనూ, నామినేషన్లు వేసిన తర్వాత అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తారు. తాత్కాలిక పార్టి కార్యాలయాలకు, వాహనాలకు, మైక్ సేట్ల వినియోగానికి, ప్రచార వాహనాలకు, దృశ్య విజ్ఞాన వాహనాలకు, బహిరంగ సభలు, సమావేశాలకు రాజకీయ పార్టీలు దరఖాస్తు చేసుకుంటే 24 నుంచి 48 గం టల్లో అనుమతులు జారీ చేసే ఏక గవాక్ష వేదిక.

**-సీ- విజిల్ యాప్ ..** స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కునేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ తెచ్చిన అతి ముఖ్యమైన యాప్ సీ-విజిల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ నుంచి పౌరులు/ ఓటర్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. తొలుత మొబైల్ నం బర్, చిరునామాతో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉం టుంది. యాప్లోకి లాగిన్ అయినప్పుడు ఫోటో, వీడియో ఐకాన్లను చూడ గలుగుతారు.

నగదు,మద్యం, బహుమతులు పంపిణీ , ఉల్లంఘనలు, పోస్టర్లు, బ్యానర్లు, తుపాకులు, పిస్టళ్లు వంటి ఆయుధాల ప్రదర్శన, బెదిరింపు, పెయిడ్ న్యూస్, ప్రభుత్వఆస్తులు పాడు చేయడం, ప్రవేటు ప్రాంతంలో, ఆస్తుల వద్ద అనధికార ప్రచారం, తదితర వాటిని ఎవరైనా కెమెరాతో తీసి అప్లోడ్ చేసి నిఘా పెట్టే అవకాశం ఉంది. ఈ ఫిర్యాదులపై 100 నిమిషాలలో చర్య తీసుకోవడం గమనార్హం.

**- " కేవైసీ యాప్ "..**ఎన్నికల బరిలో ఉన్న రాజకీయ పార్టీల, అభ్యర్థుల వివరాలన్నీ ,ఏనియోజక వర్గంనుంచిపోటీచేస్తున్నారు వంటి సమాచారం ఉంటాయి. పోటీలో ఉండే అభ్యర్థులకు చెందిన నేర చరిత్రను పౌరులు తెలుసు కునేందుకు ఈ యాప్ దోహద పడుతుంది.అభ్యర్థులపై క్రిమినల్ కేసులు, నేరారోపణల సమాచారం.. నామినేషన్ల జాబితా, ఎన్నికల విధానాన్ని ఈ యాప్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంది.

**-సుగం యాప్ ..**రాజకీయ పార్టీల, ప్రతినిధుల, అభ్యర్థుల ప్రచార వాహనాలనియంత్రణకోసం,ఎన్నికలవిధుల్లో ఉండే బృందాల వాహనాల కదలికలు తెలుసుకునేందుకు సుగం యాప్ ఉపయోగపడుతుంది. వాహనాలు నిబంధనలకు లోబడిఉన్నాయా.. లేదా? తెలుసుకునేందుకు రూపొందించిన ప్రత్యేక యాప్.

### వేసవిలో ప్రమాదాలు జరగకుండా

### పోర్ట్,పరిశ్రమల్లో పటిష్టమైన చర్యలు చేపట్టాలి

#### - ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘాల సమాఖ్య ఎఎఫ్‌టియు డిమాండ్



కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘాల సమాఖ్య ఏఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ సమావేశం బొత్స యేసు అధ్యక్షతన కాకినాడ మజీద్ సెంటర్‌లో ఉన్న కార్యాలయంలో జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఏఎఫ్‌టియు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రంబాల సతీష్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు పోతున్నాయని గుర్తు చేస్తూ, పోర్టు పరిశ్రమల్లో తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని డిమాండ్ చేశారు, కార్మికులు కూడా పని ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న లోపాలు ఉన్న యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి రక్షణకై డిమాండ్ చేయాలని కోరారు. ఎఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్లమూరి మంగమ్మ మాట్లాడుతూ రొయ్యల పరిశ్రమల్లో పని చేస్తున్న మహిళా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని, తక్షణమే యాజమాన్యం చట్టపరంగా అందాల్సిన సౌకర్యాలు, జీతభత్యాలు హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు బోడపాటి విష్ణు, ఉప్పాడ అప్పారావు, సహాయ కార్యదర్శులు టి.శ్రీను,రామకృష్ణ,సూరిబాబు,మరియుకమిటీసభ్యులు పాల్గొన్నారు.

### పెళ్లి వేడుకల్లో ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు..



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : ఎలక్షన్ సీజన్ తప్పదు పెళ్ళి వేడుకలో కూడా వినూత్నంగా వధూవరులను ఆశీర్వదించారు. ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు, వివరాల్లోకి వెళితే వరరామచంద్రాపురం మండల కేంద్రం రేఖపల్లి గ్రామంలో నాళ్ళరపు ప్రకాష్ రావు,భారతి దంపతుల కుమారుడు పవన్ కుమార్(చింటు)లక్ష్మీ భారతి (చిందు)వివాహం వేడుక ఘనంగా నిర్వహించారు . వధూవరులను సి.పి.ఎం.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు,తోపాటు,సి.పి.ఎం,పార్టీ మండల కమిటీ సభ్యులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. హాజరైన వారిలో జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్,రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని,శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, ఎం.పి.పి.కారం లక్ష్మీ, జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, సీనియర్ నాయకులు పంకు సత్తిబాబు,చీరపు తాతబాబురెడ్డి,సోడి మల్లయ్య, తోడం రాజు,చిక్కాల రామారావు,లక్ష్మణ్ రావు, జర్నలిస్టు ప్రవీణ్, అందరూ హాజరై ఆశీర్వదించారు.

### సమానత్వం కోసం పాటు పడిన మహనీయుడు జగ్జీవన్ రాం

#### - ఒమ్మి రఘురామ్



కాకినాడ, మేజర్ న్యూస్ : అంటరాని వారికి సమానత్వం కోసం పాటుపడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రాం అని వైయస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాకినాడ జిల్లా జెసియస్ కో-ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక హరిజనపేటలో ఉన్న జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా రఘురామ్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం స్వాతంత్ర్య సమర యోధులని, సంఘ సంస్కర్త అని, రాజకీయవేత్త అని, బీహార్లోని వెనుకబడినవర్గాల నుంచి వచ్చారన్నారు. అతను బాబూజీగా ప్రసిద్ధి చెందారని అన్నారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరానివారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారన్నారు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారన్నారు.రాజ్యాంగపరిషత్‌లోసభ్యునిగా కొనసాగారన్నారు. ఇటువంటి మహనీయున్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు చెరుకూరి జయరాజు, గొల్లపల్లి శ్రీను, సచివాలయ కన్వీనర్ రెడ్డి భాను ప్రతాప్, నీలపల్లి అప్పారావు, కోరడా సుబ్బారావు, దత్తి శ్రీనివాసు, నక్కా వీరబ్రహ్మం, సాకా రాజ్ కుమార్, చెరుకూరి రాజు,పడాలఅచ్చారావు, కొల్లు సతీష్, వైభోగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జరిగిన కాకరపర్రు

### సత్తెమ్మ ఆలయ ప్రతిష్ట వేడుక

#### -పాల్గొన్న కందుల దుర్గేష్



పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజవర్గం, పెరవలి మండలం, కాకరపర్రు గ్రామం శ్రీ రాంపురం వీధి నక్కల కాలువ వద్ద వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ సత్తమ్మతల్లి స్థిర ప్రతిష్ట, నూతన ఆలయ మహోత్సవ వేడుక ఏప్రిల్ 5వ తేదీ శుక్రవారం ఘనంగా జరిగింది పరిసర గ్రామాల నుండి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. నిడదవోలు నియోజకవర్గం జనసేన తెదేపా బిజెపి ల ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ ఈ వేడుకలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిడదవోలు నియోజకవర్గం జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ వెంట జనసేన నాయకులు పెప్పర రవికుమార్ సంగీత నాగు పువ్వల సదాశివ గోపి తెదేపా జనసేన లకు చెందిన కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్

#### - ఆర్‌డిఓ.ఎస్ సుధాసాగర్



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన ప్రసిద్దుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని ఆర్డిఓ ఎస్ సుధా సాగర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో 116వ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ప్రభుత్వ పరంగా సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కూడా బాబు జగజీవన్ రామ్ పని చేశారన్నారు. 1935లో అంటరానివారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడని. ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని చేపట్టానన్నారు. భారత మంత్రివర్గంలో కార్మిక మంత్రిగా, భారతదేశంలో అనేక కార్మిక సంక్షేమ విధానాలకు పునాది వేశాడన్నారు. జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ కార్మిక సదస్సుకు హాజరైన ప్రతిష్టాత్మక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంలో జగజీవన్ రామ్ ఒకరు అన్నారు. తదుపరి భారత మంత్రివర్గంలో కార్మిక మంత్రిగా, భారతదేశంలో అనేక కార్మిక సంక్షేమ విధానాలకు పునాది వేశాడన్నారు. జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ కార్మిక సదస్సుకు హాజరైన ప్రతిష్టాత్మక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంలో ఒకడు జగజీవన్ రామ్ అన్నారు. అతను బీహార్‌లోని ససారం నియోజకవర్గం నుండి ఎన్నిక య్యన దగ్గర నుండి 1936 నుండి 1986 వరకు పార్లమెంటులో వరుసగా 30 సంవత్సరాలపాటు సభ్యుడని, భారతదేశంలో సుదీర్ఘ కాలం క్యాబినెట్ మంత్రిగా ఉన్న రికార్డు ఆయన సొంతనన్నారు. కేంద్ర కార్మిక మంత్రి, కేంద్ర కమ్యూ నికేషన్ మంత్రి, కేంద్ర రవాణా, రైల్వే మంత్రి, కేంద్ర రవాణా కమ్యూనికేషన్ మంత్రి, కేంద్ర కార్మిక ఉపాధి పునరావాస మంత్రి, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి, కేంద్ర రక్షణ మంత్రి, కేంద్ర వ్యవసాయ, నీటి పారుదల మంత్రిగా పనిచేసారన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ పరిషత్ ఒక సభ్యులలో ఒకరన్నారు.

రక్షణ మంత్రిగా ఉన్న సమయంలోనే 1971 లో ఇండో పాకిస్తాన్ యుద్ధం సమయంలో యుద్ధంలో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందిన తరువాత భారత అత్యవసర పరిస్థితులలో ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి విధేయుడిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డివో ఏ.శాంతి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి విజయం...రాష్ట్రానికి అభయం

#### - 42వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి... గన్ని



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ - జనసేన - బీజేపి కూటమి విజయం రాష్ట్రానికి అభ్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. స్థానిక 42వ డివిజన్‌లో స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఇంటింటికీ ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, గన్ని కృష్ణ తదితరులు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి మ్యానిఫెస్టో పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అధికారంలో ఉండగా జగన్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కూటమి అధికారంతోనే సాధ్యమన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే తమ కూటమితోనే సాధ్యమన్నారు. ఇక రాజమండ్రి విషయానికి వస్తే మన ప్రాచీన నగరాన్ని టూరిజం హబ్ తీర్చిదిద్దుతామన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేస్తామన్నారు. క్రీడా కారుల కోసం మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రానున్న ఎన్నికలో ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు యాళ్ల ప్రదీప్, స్థానిక టీడీపీ నాయకులు మళ్ల వెంకటరాజు, కేవీ శ్రీనివాస్, ఆదారి లక్ష్మీనారాయణ, పేరూరి అంజి, దొడ్ల బాల, తెలుగుదేశం - జనసేన - బీజేపీ పార్టీల రాష్ట్ర, రాజమండ్రి పార్లమెంట్, నగర కమిటీల నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

### 'కంప్యూటేషనల్ ఇన్నోవేషన్స్ అండ్ ఎమర్జింగ్ ట్రెండ్స్' పై రెండు రోజుల కాన్ఫరెన్స్



అల్లవరం, మేజర్‌న్యూస్: ఓడలరేవులోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో 'కంప్యూటేషనల్ ఇన్నోవేషన్స్ అండ్ ఎమర్జింగ్ ట్రెండ్స్' అనే అంశంపై జరిగిన కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిధులుగా జేఎన్‌టీయు కాకినాడ లో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి మరియూ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ డైరెక్టర్ డా. ఏ. కృష్ణమోహన్ మరియూ నైజీరియాలోని మాడుగో యూనివర్సిటీ ప్రొఫెసర్ ఉమర్ మహమ్మద్ ముఖ్య అతిధులుగా విచ్చేసారు. ముఖ్య అతిథులు తమ ప్రసంగములో కంప్యూటర్లో వచ్చిన ఆధునిక సాంకేతికపరమైన పరిజ్ఞానాన్ని ఎలా విశ్లేషించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుంచి వచ్చిన 120 పరిశోధనా పత్రాలను పరిగణనలోనికి తీసుకొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ శ్రీ బోనం కనకయ్య, చైర్మన్ శ్రీ బోనం కృష్ణసతీష్, ప్రిన్సిపాల్ డా చంద్రమౌళి, వీయస్ఏ, డీన్ డా. టీ.వీ. జనార్ధన రావు పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు కన్వీనర్‌గా డేటాసైన్స్ విభాగాధిపతి డాక్టర్ పీ. సుబ్బారావు వ్యవహరించారు. కోకన్వీనర్‌గా డా. బీ.ఎస్.ఎన్. మూర్తి, కాన్ఫరెన్స్ చైర్ గా డా.జినా వ్యవహరించారు.

## వైఎస్ఆర్సిపిలో చేరికలు



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : మండలంలోని బొబ్బర్లంక వెలిచేరు గ్రామాల నుండి కొంతమంది నాయకులు, కార్యకర్తలు పార్టీలోచేరారు. ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని, రానున్న ఎన్నికల్లో మరల వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోనం సాయిబాబా, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, సర్పంచ్ వేముల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సమన్వయంతో ముందుకు వెళ్తాం

#### - విస్తృత స్థాయి సమన్వయ

#### సమావేశంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి



అమలాపురం, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో క్షేత్రస్థాయిలో మరింత సమన్వయంతో పని చేస్తామని అమలాపురం పార్లమెంటు అభ్యర్థి హరీష్ బాలయోగి తెలిపారు. దీనికి సంబంధించి 3 పార్టీలంతా కలిసి బూత్ స్థాయి నుంచే కమిటీలు ఏర్పాటు చేసుకుని, ముందడుగు వేస్తామని స్పష్టం చేశారు. అమలాపురం పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశం అమలాపురం లోని మెట్ల రమణబాబు నివాసంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలను సమష్టిగా ఎదుర్కోవాల్సిన అవశ్యకతపై చర్చించామని వెల్లడించారు. ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి మరింత ప్రభావ వంతంగా తీసుకు వెళ్లడంపై సమాలోచనలు జరిపామన్నారు. రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో రాష్ట్రంతో పాటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షల పరిష్కారంపై హాజరైన వారి నుంచి సూచనలు స్వీకరించామన్నారు. ఉమ్మడి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలని సూచించామని తెలియజేశారు.

**వారి ఆటలు సాగనివ్వం..**పలువురు అభ్యర్థుల గైర్హాజరుపై వచ్చిన వదంతులను హరీష్ బాలయోగి కొట్టి పడేశారు. ఎన్నికల ముమ్మర ప్రచారంలో ఉన్న కారణంగా జనసేన ఎమ్మెల్యే అభ్యర్థులు గిడ్డి సత్యనారాయణ, పిగన్నవరం దేవ వరప్రసాద్, రాజోలు టీడీపీ అభ్యర్థులు దాట్ల బుచ్చిబాబు, ముమ్మిడివరం బండారు సత్యానందరావు కొత్తపేట సమావేశానికి హాజరు కావడం లేదని సమాచారం అందించారని వివరించారు. శుక్రవారం ఉదయమే పి.గన్నవరంలో తాను కూడా ప్రచారంలో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఐక్యతను దెబ్బ తీయాలని కుట్రలు పన్నుతున్నవారి ఆటలు సాగవని నొక్క చెప్పారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, అయితాబత్తుల ఆనందరావు అమలాపురం వేగుల జోగేశ్వరరావు, మండపేట వాసంశెట్టి సుభాష్, మచంద్రాపురం 3 పార్టీల కీలక నేతలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కార్యాలయంలో

### బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి



అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం మండలం గోడి గ్రామంలో ఎమ్మెల్సీ కార్యాలయము నందు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ మాజీ కౌన్సిలర్ బండారు సత్యనారాయణ, బొమ్మి ప్రసాద్, ముమ్మిడివరపు రాజు, బొమ్మి నాగేంద్రబాబు, బొమ్మి మహేష్, వీరేష్, నవుండ్రు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

తూర్పుగోదావరి

శనివారం

6 ఏప్రిల్ 2024



# డా. బాబూ జగజ్జీవన్ రామ్ మహనీయుడు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** డా.బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జె.సీతారామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జె.సీతారామారావు డా.బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ డా.బాబూ జగజ్జీవన్ రామ్ మహనీయుడని ఒక వైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అలుపెరగని సమరం సాగించిన యోధుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ సుబ్రహ్మణ్యం, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, సిసి ఆనంద్, రమేష్ కుమార్, ప్రసాద్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది ఆలీషా, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల విషయంలో వైసీపీ ప్రజల ప్రాణాలు తీస్తోంది

- రూ.13వేల కోట్లు గుత్తేదారులకు కట్టబెట్టారు
- నెలాఖరున ఖజానా ఖాళీ చేశారు
- శవరాజకీయాలు చేయడం వైసీపీ డీఎన్ఏలోనే ఉంది
- వాలంటీర్లను అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో లబ్ధిపొందాలని వైసీపీ చూసింది
- చంద్రబాబుకు ఎదురైన చేదు అనుభవం
- చంద్రబాబు కారును అడ్డుకున్న కార్యకర్తలు
- హెచ్చరించిన చంద్రబాబు



**గోపాలపురం, మేజర్‌న్యూస్ :** పింఛన్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రాణాలు తీస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ పరిధిలోని నల్లజర్లలో శుక్రవారం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. తండ్రి చనిపోయినప్పుడు, బాబాయ్ చనిపోయినప్పుడు రాజకీయ లబ్ది పొందారన్నారు. వాలంటీర్లను చంపేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ తన స్వార్ధ ప్రయోజనాల కోసం పింఛన్లకు ఇవ్వాల్సిన రూ.13 వేల కోట్లను కాంట్రాక్టర్లకు ఇచ్చి ఖజానాను ఖాళీ చేసి 1వ తేదీన ఇవ్వాల్సిన ఫించన్లు 3వ తేదీన నుంచి ఇచ్చారని అన్నారు. మార్చి 30న ఎన్నికల కమిషన్ పింఛన్ల విషయంలో ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. వాలంటీర్లను రాజీనామా చేయాలని వైసీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నారని.. వాలంటీర్లపై అక్రమ కేసులు పెట్టి వారి జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం కావాలని పింఛన్ల విషయంలో వృద్ధులను, వికలాంగులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సైకో ముఖ్యమంత్రి వృద్ధులను ఇబ్బందిపెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. శవ రాజకీయాలు వైసీపీ డీఎన్ఏలో ఉన్నాయని విరుచుకుపడ్డారు. జూలైలో ఏప్రిల్ నుంచి మూడు నెలల పింఛన్లు ఒకేసారి ఇస్తానని నేను ప్రకటించటంతో దానికి భయపడి ఇప్పుడు పింఛన్లు ఇస్తున్నారన్నారు. ఏ ప్రాంతంలో ఉన్న పింఛన్లు తీసుకునే సదుపాయం ఉందన్నారు. పింఛన్ల విషయంలో పేదలు ప్రాణాలు తీసిన ముఖ్యమంత్రి నైతిక బాధ్యతవహించి పదవి నుంచి వైదొలగాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ కూడా జగన్‌పై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

రాష్ట్రంలో తన రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ప్రాణాలు తీయడం దాన్ని ప్రతిపక్షాల మీదకు నెట్టేస్తున్నారు. రాజకీయ లబ్ధిపొందుతున్నారు. పెన్షనర్ల విషయంలో అదే జరిగిందని విమర్శించారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం వాళ్లను ఇబ్బందులు పెడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వమే కుట్రలు చేస్తుంది.. మనం చేసే పనుల వల్ల ఓట్లు పడాలి. శవరాజకీయాలు వైఎస్సార్‌సీపీ డీఎన్ఏలోనే ఉంది. జగన్ మాట విని అధికారులు కూడా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మొదటి తేదీన ఎందుకు పెన్షన్లు ఇవ్వలేదు..? ప్రభుత్వ ఉద్యోగులే పెన్షన్ ఇవ్వాలని ఎన్నికల కమిషన్ చెప్పింది. వాలంటీర్ల ప్రమేయం వద్దని తేల్చి చెప్పింది. ఎక్కడైనా ప్రభుత్వ ఉద్యోగులే బాధ్యత వహిస్తారు. ఎన్నికల కమిషన్ చెప్పింది కూడా అదే. డోర్ డెలివరి చేయవద్దని ఎలక్షన్ కమిషన్ చెప్పలేదు. ఎలాంటి డివైజస్ వాడవద్దని..నేరుగా కానీ, ఖాతాల్లో కానీ పెన్షన్ ఇవ్వాలని చెప్పింది. వాలంటీర్లను ఉపయోగించి ఎన్నికల్లో లబ్ధిం పొందాలని చూశారు. ఇటీవల జరిగిన సభలో కూడా జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చాక మొదటి సంతకం వాలంటీర్ల నియామకం పైనే చేస్తానని చెప్పడం నీచరాజకీయాలకు నాంది అని ఎద్దేవా చేశారు. వాలంటీర్ల వ్యవస్థకు తాము వ్యతిరేకంగా కాదని స్పష్టం చేశారు. వాలంటీర్లను రాజీనామాలు చేయించి వాళ్లతో తప్పుడు పనులు చేయిస్తున్నారు. మీ స్వార్థం కోసం, మీ గెలుపుకోసం వాలంటీర్లను బలిపశువులను చేస్తున్నారని దుయ్యబట్టారు. సచివాలయాల్లో 1.26లక్షల మంది ఉద్యోగులను రిక్రూట్ చేశారు. మరో 2లక్షల మంది వాలంటీర్లను నియమించారు. నేనున్నప్పుడు పంచాయతీ ఉద్యోగుల ద్వారానే సమర్థంగా పెన్షన్లు ఇప్పించాను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శితో ఫోన్లో మాట్లాడినప్పుడు ఇంటింటికీ పెన్షన్ ఇస్తామని చెప్పారు. కానీ వృద్ధులను, వికలాంగులను సచివాలయాలకు రప్పించారని విమర్శించారు. రోగులను, వృద్ధులను మంచాలపై, వీల్ ఛైర్లపై సచివాలయాలకు తీసుకువచ్చారు. వాళ్లు పడుతున్న ఇబ్బందులను చూసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు.

**-జై వనిత...మద్దిపాటి వద్దు..**

నల్లజర్ల నుంచి శుక్రవారం మధ్యాహ్నం తిరిగి వెళుతున్న చంద్రబాబుకు చేదు అనుభవం ఎదురయ్యింది. ఈ నియోజకవర్గంలో అభ్యర్థిని మార్చాలంటూ తెలుగుదేశం పార్టీలో ఎప్పటి నుంచో ఆందోళనలు చేస్తున్నారు. ఈ కారణంగానే పార్టీలో చీలికలు ఏర్పడ్డాయి. జడ్పీటీసీ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు వర్గం ప్రస్తుతం అభ్యర్థిగా ఉన్న మద్దిపాటి వెంకటరాజు వద్దని వేరే వ్యక్తికి సీటు ఇవ్వాలని పట్టుబడుతున్నాయి.

ఈ నేపథ్యంలో శుక్రవారం నల్లజర్లలో మీడియా సమావేశం ముగించుకుని తిరిగి వెళుతున్న సమయంలో చంద్రబాబుకు చేదు అనుభవం ఎదురైంది. చంద్రబాబు కారు ఎక్కుతున్న సమయంలో మద్దిపాటిని మార్చాలని గట్టిపట్టుపట్టారు. వారి మాటలను పట్టించుకోని చంద్రబాబు సమాధానం చెప్పకుండా ముందుకు సాగారు. దీంతో కార్యకర్తలు, నాయకుల్లో ఉక్రోసం తన్నుకొచ్చింది. దీంతో జై వనిత..జై.జై..వనిత అంటూ జై కొట్టారు. గెలుపులో కీలకమైన తమ మాటనే పట్టించుకోకుండా ఎలా గెలుస్తారో చూస్తామంటూ సవాల్ విసిరారు. మద్దిపాటి వద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రోడ్డుపై భైఠాయించి చాలా సేపు నిరసనలు తెలియజేశారు. చంద్రబాబు కారును అడ్డుకున్న కార్యకర్తలు మద్దిపాటి ఎమ్మెల్యే అభ్యర్థిగా వద్దని..వేరే వాళ్లను మార్పు చెయ్యాలని కార్యకర్తలు, నాయకులు చంద్రబాబు కారును అడ్డుకున్నారు.

కారు ముందు భైఠాయించి నిరసన తెలియజేశారు. చాలా సేపు చంద్రబాబు అలా కారులోనే ఉండిపోయారు. ఎంత వారించినా కార్యకర్తలు వినకపోవడంతో చంద్రబాబు చాలా సీరియస్ అయ్యారు. అభ్యర్థి మార్పుపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. చాలసేపతికి పోలీసు ఫోర్సు చొరవ తీసుకుని అక్కడి నుంచి చంద్రబాబు కారును ముందుకు పంపించారు.

## హెల్మెట్ లేని టూ వీలర్స్ వాహనదారులకు అవగాహన



ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : గౌరవ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పి జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డిఎస్పి అంబికా ప్రసాద్ పర్యవేక్షణలో సీఐ ధవళేశ్వరం ఆధ్వర్యంలో ధవళేశ్వరం ఎస్ఐ క్రాంతి కుమార్, ఎస్సై హరిబాబు,వారి సిబ్బందితో కలిసి బ్యారే సెంటర్లో వాహనాల తనిఖీ చేసి హెల్మెట్ లేని టూ వీలర్స్ వాహనదారులకు హెల్మెట్ మీద అవగాహన కల్పించి, హెల్మెట్ అందజేయడం జరిగింది.

## వాహన తనిఖీల్లో 2 లక్షలు నగదు లభ్యం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో చేపట్టిన వాహన తనిఖీల్లో గురువారం రాత్రి నగదు పట్టుబడినట్లు రిటర్నింగ్ అధికారి మరియు ఆర్డీవో సీతారామారావు తెలిపా రు. సామర్లకోట సమీపంలోని రాక సెరామిక్స్ వద్ద వద్ద ఫ్లైయింగ్ స్కాట్ అధికారి సామర్లకోట మున్సిపల్ కమిషనర్ రామారావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించగా వాహనంలో 2 లక్షల 48 వేల రూపాయల నగదు పట్టుబడిందన్నారు. సామర్లకోటకి చెందిన మాసిన వెంకట రావు వద్ద 1,48000/- కాకినాడ కి చెందిన లంకాసాని సత్యనారాయణ వద్ద 1,00,000/- నగదు లభించగా, సరైన పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసి కాకినాడ ట్రెజరీకి జమ చేసినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రామారావు తెలియజేశారు.

## జగ్గంపేట నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నెహ్రూను గెలిపిస్తాం

-జనసేన నాయకులు తుమ్మలపల్లి రమేష్

-రామచంద్రపురంలో తెలుగుదేశం, జనసేన, జనసేన నాయకుల ఆత్మీయ కలయిక



కిర్లంపూడి, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గ నుండి పోటీ చేస్తున్న ఉమ్మడి పార్టీల అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ను గెలిపిస్తామని జనసేన నాయకులు తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో ఆయన నివాసం లో జ్యోతుల నెహ్రూ , కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, బిజెపి జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, జనసేన, టిడిపి, బిజెపి నాయకుల ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ 13 వేల కోట్లు రూపాయలు కేవలం నలుగురు కాంట్రాక్టర్ల కు దోచిపెట్టడం జరిగిందన్నారు. అందులో 2 వేల కోట్లు అవ్వ తాతలకు ఫించన్ ఇవ్వవచ్చు కదా అని నెహ్రూ ఎద్దేవా చేశారు. రేపు రాబోయే కాలంలో ప్రజల కోసం నిత్యం పాటుపడే తుమ్మలపల్లి రమేష్ నాయకత్వంలో జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ఎస్ వి ఎస్ అప్పలరాజు,తోట రవి, తోట గాంధీ, చదరం చంటిబాబు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కో సాయి తేజ, జాస్తి వసంత్, కొత్త కొండబాబు, జనసేన నాయకులు బుదిరెడ్డి శ్రీనివాస్, పాలిశెట్టి సతీష్, ఉలిసీ ఐరాజ్, మరిచే రామకృష్ణ, దీపు, మొగిలి గంగాధర్, కిర్లంపూడి మండల బిజెపి అధ్యక్షులు యడల రాంబాబు తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ తదితరులు ఉన్నారు.

## డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** శుక్రవారం డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్& ఎన్ఫోర్స్మెంట్ అధికారి వారి కార్యాలయములో రీజనల్ విజిలెన్స్ ఎస్.పి.కె .ఎస్.ఎస్. వి.సుబ్బారెడ్డి, డాబాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించియున్నారు. ఈ సందర్భముగా కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త అని పేర్కొన్నారు. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన అతను భారత పార్లమెంటులో నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పదవులు నిర్వహించడమే కాకుండా, భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు అని, మరీ ముఖ్యంగా అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడింది అని పేర్కొన్నారు.భారత రాజ్యాంగములో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాల యొక్క ప్రాముఖ్యత పై అధిక ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో ఈయన కూడా ఒక్కరు అని పేర్కొన్నారు. బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు మరియు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ బొబ్బిలి దేవమ్మ దేవస్థానం వద్ద అన్నసమారాధన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మండలంలోని పెదబ్రహ్మదేవం గ్రామంలో గల పంట పొలాల మధ్య వెలసిన శ్రీ బొబ్బిలి దేవమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద మహాన్నదానం నిర్వహించినట్లు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు గ్రామ రైతు సంఘం నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ లక్ష్మీ కళ్యాణి ఎంటర్ ప్రైజస్ ప్రైవేట్.లి. ప్రొప్రయిటర్ చందవోలు వీరవెంకట సత్యనారాయణ మూర్తి (సత్తిపండు )తెలియజేశారు. పెదబ్రహ్మదేవం చిన్న రేవు పంటపొలాల మధ్య రైతు సోదరులు అందరూ ఆర్థిక సహకారంతో నిర్మించిన శ్రీ బొబ్బిలి దేవమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి మహా అన్నదానం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు, తోటకూర పెద్ద రామారావు, తోటకూర సత్తిబాబు,బండారు కొండ, కట్టా చక్ర రావు, తిరం శెట్టి సతీష్, గ్రామ రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## సుగుణ రెడ్డికి ఐ.ఐ.ఎమ్. కోల్‌కత్తాలో ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ హోదా పురస్కారం



**కాకినాడ,మేజర్‌న్యూస్:** ఐఐఎంలో ఇండియాలోనే 4వ స్థానంలో ఉన్న ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, కలకత్తాలో "ఎడ్యుకేషనల్‌లీడర్‌షిప్" ప్రోగ్రామ్ విజయవంత ంగా ముగిసింది. ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా. సుగుణా రెడ్డి జులశ్రీముఖా 11 నెలల కోర్సును పూర్తిచేసి, ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొనడం జరిగింది. ఈ జులశ్రీముఖా కార్యక్రమానికి ఇండియలో ప్రముఖ జాతీయ కంపెనీల డైరెక్టర్లు మరియు వివిధ ఇంటర్నేషనల్ స్కూల్స్ యాజమాన్యం, ప్రిన్సిపల్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి మాట్లాడుతూ ఎడ్లీప్ ప్రోగ్రామింగ్ కోర్సులను చేయడం వల్ల ప్రముఖులతో పరిచయాలు మరియు ఒకరి అభిప్రాయాలు మరొకరితో పంచుకోవడానికి ఇది ఒక మంచి వేదిక, అంతే కాకుండ తన విద్యాసంస్థలను మరింత నైపుణ్యంతో అభివృద్ధి చేయడానికి తోర్పడుతుందని తెలియజేశారు. ప్రతి విద్యార్థి డిగ్రీ పూర్తి చేసుకుని బయటకు వెళ్లేటప్పుడు ఒక చేత్తో డిగ్రీ పట్టా మనకు చేతిలో 3,4 ఉద్యోగ నియామక పత్రాలు తీసుకుని వెళ్లే విధంగా చేయడమే ఆదిత్య డిగ్రీ కళాశాలల యొక్క ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు.ఈ ఎడ్యుకేషన్ లీడర్షిప్ ప్రోగ్రామ్ చేయడం వల్ల తమ యొక్క విద్యాసంస్థలను డిజిటలైజ్ చేయడానికి ఎంతగానో దోహదపడుతుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యా ప్రమాణాలను అత్యధిక స్థాయిలో పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి ఐఐటి కలకత్తాలో 11 నెలల ఎడ్యుకేషనల్ లీడర్షిప్ కోర్సు పూర్తిచేసిన ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ హోదా పురస్కారం అందుకున్న ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా. సుగుణ రెడ్డిని ప్రశంసించారు.

## కలిసికట్టుగా విజయం సాధిస్తాం!

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అరకు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అరకు పార్లమెంటు మాజీ ఎంపీ, బీజేపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత పిలుపునిచ్చారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గం మూడు పార్టీల (బీజేపీ, టీడీపీ, జనసేన) సమన్వయ కమిటీ సమావేశం విశాఖపట్నంలో నిర్వహించడం జరిగింది. అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత తో పాటు పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ అభ్యర్థులతో రంపచోడవరం నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అరకు పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికల్లో విజయం సాధించాలని నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ నాయకులు ప్రకటించారు.

## వేసవిలో రైతులు మూగజీవాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** వేసవిలో జీవాలు ఒక్కోసారి మృత్యువాత పడుతుంటాయని ముఖ్యంగా మేకలు, గొర్రెలు, కోళ్ళు, వడదెబ్బకు గురవుతాయని, అందువల్ల రైతులు మూగజీవాల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, ఆనూరు పశు వైద్యాధికారిణి అన్నపూర్ణ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ వడదెబ్బకు గురయ్యే జీవాల లక్షణాలు శరీర ఉష్ణోగ్రత అధిక మవడం, మేత మేస్తుండగానే తీవ్ర అస్వస్థతకు గురై క్రింద పడిపోవడం త్రాగునీటికి ఆరాటపడడం, నోటి నుంచి నురగ రావడం వంటి లక్షణాలు ఉంటాయని, వెంటనే రైతులు గుర్తించాలని ఆమె తెలిపారు. అలాగే వడదెబ్బతో చూలుతో మేకలు, గొర్రెలు వడదెబ్బకు గురైతే గంటల వ్యవధిలో మృత్యువాత పడే అవకాశం ఉందని, జీవాలలో పిల్లలైతే అప్పటికప్పుడు మృత్యువాత పడే ప్రమాదం ఉంటుంది, కావున ఏ మాత్రం అనుమానం వచ్చినా, వెంటనే పశు వైద్యులను సంప్రదించాలని ఆమె సూచించారు. దీంతో పాటు మూగ జీవాలను మేత కోసం ఉదయం 10 తరువాత ఎండలకు బయట త్రిప్పరాదని, నీరు అందుబాటులో ఉండే ప్రాంతాలకే మేతకు తోలుకు పోవాలని, వీలైనంత ఎక్కువగా పచ్చిగడ్డి మేతగా వేయాలని, ఇళ్ళ వద్ద క్రమం తప్పకుండా నీరు త్రాగించాలని, అలాగే చూలుతో ఉన్న జీవాలను ఎండలకు త్రిప్పరాదని ఆమె సూచించారు. వెంటనే దగ్గరలోని పశువైద్యులను సంప్రదించి, జీవాలపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

## వాస్తవాలకు దగ్గరగా పనిచేస్తాం

-ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా విధులు

-లా & ఆర్డర్ మాకు ముఖ్యం -ఎస్సై కె నాగరాజు



**వి.ఆర్.పురం, మేజర్‌న్యూస్ :** వాస్తవాలను దగ్గరగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తామని ఎస్సై కె నాగరాజు,స్పష్టంచేశారు.శుక్రవారం వరామచంద్రాపురం,వివేకానంద ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువతో సన్మానించారు.స్వీట్స్ అందించి కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ ఉదయం,సాయంత్రం గస్తీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మండలంలోకొన్ని వివాదాస్పద, సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నాయని వాటిపై ఫోకస్ చేస్తున్నామని వివరించారు.ఏపార్టీవారైనా పర్యటనలు జరిగే శమస్యాత్మక ప్రాంతాల్లో ( ఎల్.డబ్ల్యు.ఇ)లెఫ్ట్ వింగ్ ఎక్సుమీట్స్ ముందుగానే ఆ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకుంటామని,ఆయన అన్నారు.తుమ్మిలేరు,పోచవరం,కోటారిగొమ్ము,తదితర ప్రాంతాల్లో ఫోన్ సిగ్నల్స్ లేని చోట ఎప్పటికప్పుడు సమాచారం కోసం ప్రత్యేక ఏర్పాట్లుచేస్తారని వివరించారు.ఇంకా చాలా ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని చెప్పారు. మాకు పైఅధికారుల,నుండి డైరెక్షన్ ఉందన్నారు. లా&ఆర్డర్ విషయంలో కాంప్రమైజ్ లేదని స్పష్టంచేశారు.

## గ్రామాలలో బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలు



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రౌతులపూడి మండలంలోని గ్రామాలలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రౌతులపూడి స్థానిక పర్యావరణ పరిరక్షణ కార్యాలయం వద్ద దళిత మేధావులు నాయకులు హాజరయ్యి బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం జిల్లా కార్యదర్శి బత్తిన అప్పారావు, బి.ఎస్.పి పార్టీ నాయకులు కొత్తపల్లి అర్జున్ రావు, అపురూప్,మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టు సత్యనారాయణ జయంతి కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తిన మాట్లాడుతూ కులం మతాలకు అతీతంగా భారతీయులందరూ బాబు జగజ్జీవన్ రావ్ సేవలు మరువలేనివి అన్నారు.భారత స్వాతంత్ర సమరయోధులు,భారత తొలి ఉప ప్రధానమంత్రి, సంఘ సంస్కర్త అయినటువంటి మహా మేధావి అని కొనియాడారు.

## అధికారుల నిర్లక్ష్యంతో పింఛనుదారులు కష్టాలు



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రౌతులపూడి మండలములో అందిస్తున్న పింఛను దారులకు అధికారుల నిర్లక్ష్యముతో కష్టాలు మొదలయ్యాయి.ఆయా సచివాలయం సిబ్బంది సమయపాలనలేని విధులు వృద్ధులు,వికలాంగులు, మహిళలు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటివంటి కారణాలతో పింఛన్ పొందాలంటే ప్రయాసం ఎదురు కాపులు తప్పడం లేదని పింఛన్లు దారులు ఆరోపిస్తున్నారు.నెలలో మొదటి తారీఖున ఇంటి ముందుకు తెచ్చి ఇచ్చే వాలంటీర్లను ఎన్నికల కోడ్ సందర్భంగా పక్కన పెట్టారు.గత వాలంటీర్లు వ్యవస్థ గడప వద్దకే తెచ్చిపంపిణీ చేసేవారు.అలవాడ పడ్డ పింఛను దారులు సచివాలయాలు చుట్టూ తిరగలేక పోతున్నామని వాపుతున్నారు.ఆయా సచివాలలో అధికారుల బాధ్యత రహిత విధుల పట్ల వీసారి పోతున్నారు.పెన్షన్ దారులకు ఏవో సాకులు చెబుతూ అధికారులు తప్పించుకుంటున్నారు.దీంతో వృద్ధులు, వికలాంగులు, వితంతులు కాస్తున్న ఎండలకు సొమ్మసిల్లి పోతున్నారు.ప్రభుత్వ సమయపాలనకు విధులకు హాజరు కాకున్నా అడిగే వారే లేరనే ధోరణితో కొందరు సచివాలయం సిబ్బంది విధులకు డుమ్మా కొడుతున్నారని తెలుస్తోంది. గ్రామస్థాయిలో పింఛన్లు దారుల సంఖ్యను బట్టి పంపిణీ పై పర్యవేక్షణ చేసి తాత్కాలిక మౌలిక వసతులు ఏర్పాటు చేయాల్సిన అవసరం అధికారులపై ఉంది.

## సికిల్ సెల్ ఎనీమియాపై కళాజాత

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :**సికిల్ సెల్ ఎనిమియాపై లాగరాయి పీహెచ్ సి పరిధిలో శుక్రవారం కళాజాత కార్యక్రమం నిర్వహించారు. గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ ఆదేశాల మేరకు రాజమండ్రి కి చెందిన విభూతి బ్రదర్స్ మనదలం లోని లాగరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మలేరియా రాకుండా జాగ్రత్తలు ఈ నెల 16నుంచి ఇళ్ళల్లో ఏసీఎం మందు స్ప్రే చేయించుకోవాలని అలాగే తల్లి బిడ్డ ఆరోగ్యం తల్లిపాలు ప్రాముఖ్యత హాస్పిటల్లో ప్రసవాలు,వివాహ వయసుతోపాటు సికిల్ సెల్ వ్యాధిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు రక్త పరీక్షలు అందరూ చేసుకోవాలని వివాహానికి ముందు ట్రైటు ఉన్నట్లయితే అమ్మాయికి అబ్బాయికి ఇద్దరికీ ఉంటే పెళ్లి చేయకూడదని అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని 40 సంవత్సరాలు లోపు వారందరూ కూడా రక్తపరీక్ష చేయించుకోవాలని ఉంటే దీనికి మందులు హైడ్రాక్స్ యూరియా పోలిక యాసిడ్ మాత్రలు వాడాలని పౌష్టిక ఆహారం తినాలని ఎక్కువగా నీరు త్రాగాలని కళాజాత బృందం వారు ప్రజలను నవ్విస్తూ మెజీషియన్ మ్యాజిక్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కళాకారులు విభూతి శ్రీనివాసరాజు వై చిరంజీవి అవగాహనా కల్పించారు. లాగరాయి మెడికల్ సిబ్బంది వున్నారు.

## కొరియర్ సర్వీస్ వారికి పలు సూచనలు జారీ



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సీఐ జీవి వినయ మోహన్ , ఎస్సై క్రాంతి కుమార్, ఎస్ఐ హరిబాబు వారి సిబ్బందికితో కలిసి మూడు టీమ్‌లుగా విడిపోయి ధవళేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఉన్న కొరియర్ సర్వీసెస్ మరియు పార్సెల్ సర్వీసెస్ తనిఖీ చేసి పేలుడు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు, నగదు వంటివి సరఫరా చేయకూడదని, అనుమానం ఉన్న వారిపై పోలీసువారికి సమాచారం ఇవ్వాలని కొరియర్ సర్వీసెస్ వారికి పలు సూచనలు చేయడమైనది.

## కాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం

### -గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవ సంస్థ మరో పేద కుటుంబానికి గ్రూప్ సభ్యులు చేతుల మీదగా 40వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశామని సంస్థ అధ్యక్షులు కట్టా భాస్కర్ తెలియజేశారు. రాజమండ్రి మండలం ధవళేశ్వరం గ్రామానికి చెందిన అండిబోయిన సిరి శరణ్య క్యాన్సర్ ట్రీట్మెంట్ నిమిత్తం ఇబ్బంది పడుతున్నారని ఆ సంస్థ సభ్యులు కడలి వెంకటరమణ గారు గ్రూప్ అధ్యక్షులకి తెలియజేయడంతో గ్రూప్ సభ్యులతో చర్చించి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుబ్బల శ్రీనివాస్ గారు దొంగ శ్రీనుబాబు కోట నాగరాజు చెల్లుబోయిన సుబ్రహ్మణ్యం కడలి రాంబాబు బైరిశెట్టి వెంకటరమణ కట్టా శ్రీను వాసంశెట్టి గంగాధర్ మరియు గ్రూప్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బీసీలకు సముచిత స్థానాన్ని కల్పించిన రాజకీయ పార్టీని బీసీలు గెలిపిస్తారు

### -బీసి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కర్యదర్శి తాతా కృష్ణారావు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** బీసీలకు సముచిత స్థానాన్ని కల్పించిన రాజకీయ పార్టిని బీసీలు ఎప్పటికి మర్చిపోరు, బీసీలే ఆపార్టిని ముందుండి గెలిపిస్తారాని బీసి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కర్యదర్శి తాతా కృష్ణారావు అన్నారు. శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టి కొవ్వూరు నియోజకవర్గ అభ్యర్థి తలారి వెంకట్రావు, రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు రాజీవ్ కృష్ణతో కలిసి బీసి నాయకులతో కలిసితాత కృష్ణారావు ఇంటిలో సమావేశం అయ్యారు. జరుగుతున్న ఎన్నికల్లో బీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టికి మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికల నేపధ్యంలో రాజకీయ పార్టీలు బీసిలకు ఇస్తున్న ప్రాధాన్యతను చూస్తున్నామని అన్నారు. జగన్మోహనరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టిలో శాసన సభ స్థానాలలోనూ, ఎంపీ,ఎమ్మెల్సీ స్థానాలలోని ప్రాధాన్యత ఇవ్వడం అభినందనియ్యమని అన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లోను బీసీలకు సముచిత స్థానాన్ని కల్పించాలని కోరారు. బీసిలకు రాజ్యాధికారం దక్కాలనే దిశగా బీసి సంక్షేమ సంఘం పోరాటం చేస్తున్నదని గుర్తు చేసారు. కులగణన ప్రకారం బీసీలు జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికి ప్రాధాన్యత విషయంలో పూర్తి న్యాయం జరగాల్సి ఉందని అన్నారు. బీసిలకు ప్రాధాన్యతి నిచ్చిన రాజకీయ పార్టిలకే బీసిల మాద్దతు ఉంటుందని తాతా కృష్ణారావు స్పష్టం చేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టి రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు జగన్మోహనరెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. బీసీల అభ్యున్నతికి పార్టిపరంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టికి రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాజీవ్ కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కొడూరి శివరామ కృష్ణలను దుశాలవాలతో తాతా కృష్ణారావు సత్కరించి పుష్పగుచ్చాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ మహిళా కార్యదర్శి ఏలూరి విజయలక్ష్మి, బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టా వీరబాబు, బొర్రా కృష్ణ, ఊనగట్ల సర్పంచ్ మట్టా వెంకట్రావు. ఆరికిరేవుల సర్పంచ్ మట్టా శ్రీనివాస్, వేములూరు సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాస్, మారిశెట్టి మురళీ, మారిశెట్టి వెంకటేశ్వరరావు, బీసి నాయకులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ ఆశయాలు కొనసాగించాలి

### - జయంతి వేడుకలలో వక్తలు



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్‌జీవితంస్ఫూర్తి దాయకమని ఆయనఆశయాలనుప్రతి ఒక్కరు కొనసాగించాలని పెద్దాపురం నియోజక వర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు అన్నారు. దళిత సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఉన్నతమైనదనీ పేర్కొన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్ ఆధ్వర్యంలో శుక్రవారం సామర్లకోట 6వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ విగ్రహానికి దవులూరి దొరబాబు,మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ గోకిన సునేత్ర దేవి,కార్మిక సంఘ నాయకులు దవులూరి సుబ్బారావు,గొరకపూడి చిన్నయ్య దొర లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు ముఖ్యఅదితులు,మాదిగ సంఘ నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆవాల లక్ష్మి నారాయణ, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ నాయకులు మడికి మేరీ సోనియా,మైలా బత్తుల జానీ మొజేస్, సల్లూరి కళ్యాణ్,కాళ్ల లక్ష్మి నారాయణ,వల్లూరి నాని,జనార్ధన్ , కాతేటి అరుణ్ కుమార్, వారా సుధాకర్,లింగం శివ ప్రసాద్,మద్దాల శ్రీను,పులిమెరు ప్రకాశ్,కాపవరపు కుమార్, పాలికి కుసుమ చంటి బాబు, నేతల హరిబాబు,బీపెల్లి పండు, తదితర బాబూ జగ్జీవన్ రామ్ యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

### -మండల వ్యాప్తంగా జగజ్జీవన్ రామ్ జయంతి



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్117 జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గోపాలపురం పెద్దగూడెం లో ఉన్న జగజ్జీవన్ రామ్ విగ్రహాని నాయకులు పువ్వుల దండలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన ఉప ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారన్నారు. దేశ అభివృద్ధితో పాటు దళితుల సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు. ఉప ప్రధాని పదవుతోపాటు అప్పటి ప్రభుత్వంలో కేంద్రం మంత్రులుగా పనిచేసి ఎనలేని సేవలు అందించాలన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాయంత్రం జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూసం మోహన్ రెడ్డి, ఇంజమూరి సుబ్బారావు, ఎం శ్యాంసుందర్ రెడ్డి, పి సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ తానేటి వీర రాఘవులు,కిశోర్, కే వెంకటేశ్వరరావు, గ్రామస్తులు, నాయకులు, జగజ్జీవన్ రామ్ యూత్ సభ్యులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల పనివేళల్లో మార్పు- సిడిపిఓ జి.ఉష



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లా ఐసిడిఎస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం ఐసిడిఎస్ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాల పనివేళల్లో మార్పు చేయడం జరిగిందని, పెద్దాపురం ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ప్రాజెక్ట్ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాలు ఈ నెల 4 నుండి 31వ తేది వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిచేస్తాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజనం తరువాత పిల్లలను ఇంటికి పంపిస్తారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు మే1 నుండి 15 వరకు, అంగన్‌వాడీ సహాయకులకు మే 16 నుండి 30వ తేది వరకు వేసవి సెలువులు ప్రకటించనున్నారని ఆమె పేర్కొన్నారు.

## పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు వేసవి దృష్ట్యా సౌకర్యాలు ఏర్పాటు

### ఎపిఓ రాజాబాబు

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా కూలీలు పనిచేసే ప్రదేశంలో వేసవి దృష్ట్యా సౌకర్యాలు జిల్లా కలెక్టర్, డ్వామా ఉన్నతాధికారులు పి.డి, ఎ.పి.డి.ల సూచనల మేరకు పెద్దాపురం ఎంపిడిఓ ఎం.ఉషారాణి పర్యవేక్షణలో మండలంలో ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించినట్లు ఎపిఓ రాజాబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ మండలంలోని ప్రతీ పని ప్రదేశం నందు మేట్ వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు ఉపాధి కూలీలకు అందుబాటులో ఉంచడం జరిగిందని, పని ప్రదేశం వద్ద షామీయానాలు, త్రాగునీరు కల్పించినట్లు ఎపిఓ తెలిపారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్న నేపథ్యంలో కూలీలకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మండలంలో పనిచేసే ఉపాధి కూలీలకు తప్పనిసరిగా పనిచేసిన ప్రతీ చోట షామీయానాలు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లుకు ఎపిఓ సూచించారు.

## సామర్లకోట భీమేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ చీఫ్ సెక్రటరీ

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పంచారామ క్షేత్రమైన సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామి వారిని శుక్రవారం సాయంత్రం తెలంగాణ చీఫ్ సెక్రెటరీ శాంతకుమారి భీమేశ్వర స్వామి వారిని అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న చీఫ్ సెక్రటరీకి అసిస్టెంట్ కమిషనర్ & డిస్టిక్ ఎండోమెంట్ ఆఫీసర్ పులి నారాయణ మూర్తి మరియు అలయ కార్యనిర్వహణ అధికారి బళ్ల నీలకంఠం ఆలయ అర్చకులతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ నంది మండపంలో ఆలయ అర్చకులచే ఆశీర్వచనం చేయించి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలి

### - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### - పోలీస్ సబ్ డివిజనల్ అధికారి బి.రామకృష్ణ

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులో ఉన్న కారణంగా రామచంద్రపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861, సెక్షన్ 144 సిఆర్‌పిసి మరియు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారిచే నిర్దేశించిన మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ నిబంధనలు అమలలో ఉన్నందున రామచంద్రపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి రామచంద్రపురం టౌన్, ద్రాక్షారామ, మండపేట టౌన్, మండపేట రూరల్, అంగర, రాయవరం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాలలో ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు ఊరేగింపులు మరియు ర్యాలీలు జరపడానికి వీలులేదని పోలీస్ సబ్ డివిజనల్ అధికారి బి.రామకృష్ణ తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రచారం నిమిత్తము నాయకులు గానీ కార్యకర్తలు గాని సభలు సమావేశాలు ర్యాలీలు ఊరేగింపులు ప్రచారాలు వంటివి జరుపుకొనుటకు దానికి సంబంధిత అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల వద్ద నుండి ముందస్తు అనుమతి విధిగా నిర్దేశించిన కాలవ్యవధిలో పొందవలసి ఉందని, ప్రైవేటు కార్యక్రమాలకు ఇతర మత ప్రచారములైన జాతరలు ఊరేగింపులు వంటివి జరపడానికి రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వద్ద ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందవలసి ఉందని, రాజకీయ పార్టీల ప్రచార సభలో సమావేశాలు ఊరేగింపులు మరియు ఇతర ప్రైవేటు కార్యక్రమాలలో డిజె సౌండ్ సిస్టములను అనుమతి ఇవ్వబడదని, ఆ విధముగా కార్యక్రమాలలో డిజె సౌండ్ సిస్టములను ఉపయోగించిన ఎడల వాటిని పోలీసువారు స్వాధీనపరుచుకుని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఆయన తెలిపారు. పై విషయాన్ని అందరూ గమనించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించవలసిందిగా డి.ఎస్.పి. బి.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. పై నియమ నిబంధనలు అతిక్రమించిన ఎడల చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురని డీఎస్పీ రామకృష్ణ తెలిపారు.

# ముందస్తు అనుమతి తప్పనిసరి



**అల్లవరం, మేజర్ న్యూస్ :** సారత్వీక ఎన్నికల నియమావళి అమలులో ఉన్న కారణంగా అమలాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో, ఎన్నికల కమిషన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు 144 సెక్షన్ యాక్ట్ కూడా అమలులో ఉన్నందున అమలాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి 1) అమలాపురం టౌన్ 2) అమలాపురం రూరల్ 3) అల్లవరం 4) ఉప్పలగుప్తం 5) మమ్మిడివరం 6) ఐ పోలవరం 7) కాట్రేనికోన పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలలో ముందస్తు అనుమతి లేకుండా ఇటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరపడానికి వీలు లేదని పోలీస్ యంత్రాంగం తెలిపింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన రాజకీయ పార్టీలకు ప్రచారం నిమిత్తం నాయకులు గాని, కార్యకర్తలు గాని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరుపుకొనుటకు దానికి సంబంధిత అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల వద్దనుంది ముందస్తు అనుమతి పొందవలసి ఉంది. ప్రైవేట్ కార్యక్రమాలకు, ఇతర మత ప్రచారము అయిన జాతరలు, ఊరేగింపు వంటివి జరగడానికి అమలాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డిఎస్పీ) వద్ద ముందుగా అనుమతి పొందవలసి ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీల సభలు,సమావేశాలు, ఊరేగింపులు మరియు ఇతర ప్రైవేట్ కార్యక్రమాల్లో డీజే సౌండ్ సిస్టమ్లకు అనుమతి ఇవ్వబడదు.ఆ విధంగా కార్యక్రమాల్లో డిజె సౌండ్ సిస్టం లను ఉపయోగించిన యడల వాటిని పోలీసు వారిచే స్వాధీన పరుచుకుని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.ఏవిషయాన్ని అందరూ గమనించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకున్నటువంటి చర్యలకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. పై నియమ నిబంధనలు అతిక్రమించిన యెడల చట్టపరమైన బాధ్యులని పోలీసువారు తెలిపారు.

## బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి మహోత్సవం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు కాతేటి అరుణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మొదట పెన్షన్ లైన్ లో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ ఉన్న ప్రజలకు బాబు జగజ్జీవన్ రామ్ జీవితం కోసం కాతేటి అరుణ్ కుమార్ మాదిగ వివరించారు. అనంతరం కొత్తపేట కుమ్మరి వీధి మాదిగ కాలనీలలో ఉన్న బాబూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి రానున్న కాలంలో మాదిగలు జన ప్రాతిపదికన కుమ్మరి వీధిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ దేశం కోసం సుదీర్ఘ కాలం సుమారు అర్థ శతాబ్దం వివిధ శాఖలలో పనిచేసి దళిత గిరిజన బహుజన మైనారిటీ అగ్రవర్ణ పేదల మహోన్నతి కోసం అనేక చట్టాలు తెచ్చి వాటిని అమలు చేశారన్నారు. అంతే కాకుండా స్వాతంత్ర్యానికి ముందు దేశం కోసం స్వాతంత్ర సమరయోధుడిగా పనిచేసి ఎంతో త్యాగం చేశారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తికి భారతరత్న ఇవ్వకుండా ప్రభుత్వం వివక్ష చూపుతుందని అన్నారు రానున్న కాలంలో ఏ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తమ గలాన్ని ఎగువ దిగువ సభలలో వినిపించి తమ ఆత్మ గౌరవాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ వేలంగి సత్తిబాబు అధికార ప్రతినిధి పి . కాన్సిరాయ్ జిల్లా ఉపాధ్యక్షులు చిందాడ చిన్న సామర్లకోట మండల అధ్యక్షులు మసకపల్లి వీరబాబు టౌన్ ప్రెసిడెంట్ మల్లెల దుర్గాప్రసాద్ పెద్దాపురం యువజన నాయకులు జొన్నాడ బాలకృష్ణ మరియు పెద్దాపురం బీఎస్పీ ఇంచార్జీ పెయ్యల అరుణ్ కుమార్ బీఎస్పీ లీడర్ దోనం లక్ష్మణరావు ఏఐఎండీఎస్ నాయకులు కాపవరపు కుమార్ పెద్దాపురం మాదిగ కుల నాయకులు పలివెల జనార్ధన్ స్థానిక నాయకులు కాళ్ళ లక్ష్మీనారాయణ మిరియాల సాగర్ తాతపూడి కృష్ణ బాబు చిన్ని శ్రీను సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ ప్రజా సోషలిస్ట్ కూటమితోనే సాధ్యం

### -ప్రజా సోషలిస్ట్ కూటమి నాయకులు గోరింత అప్పలరాజు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పేద ప్రజలు, రైతన్నలు, నిరుద్యోగుల, అభివృద్ధి, భవిష్యత్తు కొరకు భారత రాజ్యాంగ రక్షణకు, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజా సోషలిస్టు కూటమి అధికారంలోకి రావాలని ప్రజా సోషలిస్ట్ కూటమి కాకినాడ పార్లమెంటు అభ్యర్థి గోరింత అప్పలరాజు అన్నారు. పిఠాపురం జగ్గయ్య చెరువులో కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలు పేదలు గానే మిగులుతున్నారని, రైతన్నల కష్టాలను నష్టాల పాలుజేస్తూ, నిరుద్యోగులకు చుక్కాని లేని నావ వలె వారి భవిష్యత్తుకు దిక్సూచి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజా సోషలిస్ట్ కూటమి అధికారం చేపట్టాలని దానికి పూర్తి సహకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు సహకారం చాలా అవసరమని అప్పలరాజు తెలియజేశారు. పేద బలహీనవర్గాల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా సోషలిస్ట్ కూటమి మేనిఫెస్టో విడుదల చేసిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. శ్రీమతి రమాబాయి అంబేద్కర్ మహిళా వికాస పథకం ద్వారా గ్రామీణ పట్టణ పేద మహిళా కుటుంబాలకు రూ. 30000 ఉపాధి మరియు ఇతర సంక్షేమ పథకాలు, ఆచార్య ఎన్ జి రంగా రైతే రాజు పథకం: దీనిద్వారా ప్రతి కౌలు, పేద రైతులకు మూడు ఎకరాలకు వరకు మూడు సంవత్సరాలకు ఎరువులు, పురుగుమందులు ఉచితంగా అందజేయడం, ప్రతి మండలానికి ఐదు వ్యవసాయ రోబోలు కల్పన అలాగే పద్మశ్రీ అబ్దుల్ కలాం యువతకు భవిత పథకం ద్వారా బిసి ఎస్సి, ఎస్టి మైనారిటీ వ్యవస్థకు పరిశ్రమలు వ్యాపారం కోసం రూ. 10 లక్షల నుండి కోటి రూపాయల వరకు ప్రభుత్వ హామీతో రుణం, మరియు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే రక్షణ చట్టం, పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వ సేవా కేంద్రాలు ఏర్పాటు ఇంటి వద్దకే అన్ని సేవలు శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్ర వికాస సాధన వలన అమరావతి రాజధాని ప్రత్యేక హోదా సాధన విశాఖ ఉక్కు రక్షణ సాధన,

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా పథకం, ప్రతి నియోజకవర్గంలో ఇంటర్నెట్ స్కూల్ జాబ్ కోచింగ్ సెంటర్ అన్ని పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్ అన్ని పరీక్షలు కలిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఈ విధంగా సోషలిస్ట్ కూటమి మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అన్ని వర్గాలకు అనుకూలంగా ఉండే ఈ మేనిఫెస్టోను గౌరవించి ప్రతి ఒక్కరు ప్రజా సోషలిస్ట్ కూటమి కి మద్దతు ప్రకటించాలని కోరారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి



**అన్నవరం, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంకి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారిదర్శనార్థం విచ్చేశారు. దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. శ్రీ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వేదఆశీర్వాదంఅందించగా ఏఈఓ దామోర్ల కృష్ణారావు, శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదంఅందజేశారు. ఈ కార్యక్రమంలోఆలయసూపర్డెంట్‌స్వామి,భాస్కర్‌ప్రసాదు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బొబ్బిలి దేవమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద అన్నసమారాధన



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** పెదబ్రహ్మదేవం గ్రామంలో గల పంట పొలాల మధ్య వెలసిన శ్రీ బొబ్బిలి దేవమ్మ అమ్మవారి దేవస్థానంవద్ద మహాన్న దానం నిర్వహించినట్లుకమిటీ నిర్వాహకులు గ్రామ రైతు సంఘం నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ లక్ష్మీ కళ్యాణి ఎంటర్ ప్రైజస్ ప్రైవేట్.లి. ప్రొప్రయిటర్‌చందవోలువీరవెంకట సత్యనారాయణ మూర్తి (సత్తిపండు గారు)తెలియజేశారు. పెదబ్రహ్మదేవం చిన్న రేవు పంటపొలాల మధ్య రైతు సోదరులు అందరూ ఆర్థిక సహకారంతో నిర్మించిన శ్రీ బొబ్బిలి దేవమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి మహా అన్నదానం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు, తోటకూర పెద్ద రామారావు, తోటకూర సత్తిబాబు,బండారు కొండ, కట్టా చక్ర రావు, తిరంశెట్టి సతీష్, గ్రామ రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలో చేరిన వైసీపీ కౌన్సిలర్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ పరిధి 8వ వార్డు కౌన్సిలర్ పిల్లాడి సత్యవతి, వైసీపీ నాయకులు పాలచర్ల కళ్యాణ్ కుమార్ లు శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీలో చేరారు. తెదేపా కార్యాలయంలో సామర్లకోట పట్టణ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, కౌన్సిలర్ బలుసు వాసుల ఆధ్వర్యంలో వీరిని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీ కౌన్సిలర్ పిల్లాడి సత్యవతి మాట్లాడుతూ వైసీపీ పాలన అస్తవ్యస్తంగా మారిందని తెలుగుదేశం పార్టీ ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఉద్దేశంతో తాను వైయస్సార్ పార్టీ రాజీనామా చేసి తెలుగుదేశంలో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు . గతంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్‌గా సేవలందించిన తాను ఎమ్మెల్యే రాజప్ప నాయకత్వంలో ముందు సాగుతానని ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బడుగు శ్రీకాంత్ కంటే జగదీష్ మోహన్ తాతపూడి కృష్ణ బాబు వాసంశెట్టి సూర్యనారాయణ అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.1.38 లక్షలువాహన తనిఖీలలో సీజ్

### - ఆర్వో సీతారామారావు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల నేపథ్యంలో పెద్దాపురం నియోజకవర్గంలో చేపట్టిన వాహన తనిఖీలలో శుక్రవారం ఉదయం పెద్దాపురంలో కొత్తపేట (గుర్రాల సెంటర్) వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కె.వెంకట రాజా గుప్తా ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించగా, వాహనంలో రూ. 1,38,800/- నగదు పట్టుబడిందని, పెద్దాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్వో తెలుపుతూ, ఈ నగదు టి.వాసుదేవ్ వద్ద నుండి లభించగా, సరైన పత్రాలు, ఆధారాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసి కాకినాడ ట్రెజరీకి జమ చేసినట్లు తెలిపారు.